జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 22,ఏప్రిల్,2025 www.prajajyothinews.com పేజీలు : 10



# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా, రాయపర్తి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామంలో పర్యటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితంగా..

వివరాలు 2లో...



## ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

**- మే రెండో తేదీన అర్హుల జాబితా ప్రదర్శన**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ అధికారులు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు..

2లో...

# భూ భారతి చట్టం.. రైతులకు చుట్టం

- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు
- భూ భారతితో భూ సంబంధిత సమస్యలు తీరుతాయి.
- ధరణి పోర్టలు తో రైతులు మోసపోయారు
- రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే ఈ భూ భారతి.
- భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.
- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద , జిల్లా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు




**రాయపర్తి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** భూభారతి చట్టం రైతులకు చుట్టమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మండల కేంద్రంలో రైతులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోసపోయారని దుయ్యబట్టారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం (అర్.ఓ.అర్.) పై అవగాహన సదస్సు నిర్వహించగా..

వివరాలు 2లో..

# భూ భారతి చట్టంతో.. రైతుల సమస్యలకు పరిష్కారం



**పాలకుర్తి ఏప్రిల్ 21/ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన భూ భారతి చట్టమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రైతు వేదిక లో భూభారతి పై నిర్వహించిన రైతుల సమావేశంలో సోమవారం ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి, జిల్లా కలెక్టర్ రిచ్వాన్ భాషా పాల్గొని మాట్లాడుతూ రైతుల భూమి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించరని, ఈ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

- ధరణితో రైతుల కష్టాలు తొలిగాయి
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

4

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

పూర్తి చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. బేస్మెంట్, రూఫ్ లెవెల్ లెవల్ లలో ఉన్న నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మాణం పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పనులను నాణ్యతతోవేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాయపర్తి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, టీజి ఈడబ్ల్యూఐడిసి డీఈ రామిశెట్టి రవీందర్ రెడ్డి, ఏఈ కామిశెట్టి మురళీకృష్ణ, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ ఉన్నారు. 3

## ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి ఎంపిక చేసే లబ్ధిదారులలో మహిళలు పేర్లను మాత్రమే అర్హులు జాబితాలో పెట్టాలని, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు.హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అ-ర్హతలు లేని వారిగా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్ల వెరిఫికేషన్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దారులు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. 61

## భూభారతి చట్టం తో రైతుల సమస్యలకు పరిష్కారం

భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని ఉన్నారు.రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో నమోదు చేయించు కోవాలని అన్నారు. ప్రతి ఒక్కరైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. ఈ అవగాహన సదస్సులో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రాములు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా..!

**-డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**



**సంగెం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** బీజేపీ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికి అండగా ఉండి ఆదుకుంటానని పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.సోమవారం రోజున కాపులకనపర్తి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు సదిరం కొమ్మాలు,షాపురం గ్రామానికి చెందిన పూజారి రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న బిజెపి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు డి.చంద్రమౌళి(సి.ఎం),మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా గొర్లకాపర్ల సంఘం జిల్లా కన్వీనర్ జక్కచేరాలు మండల నాయకులు శ్యామ్ రంగు రామస్వామిగౌడ్ దాసరి కుమారస్వామి బుల్లబోయిన కుమారస్వామి భూత్ అధ్యక్షులు నల్లతీగల శ్రీనివాస్ అబ్బరబోయిన ప్రభాకర్ బోనాల గోపాల్ సాయి కృష్ణ భోగ కోటేశ్వర్ షాపురం గ్రామ భూత్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి వీరేష్ గుగులోత్ అనిల్ రమేష్ అశోక్ గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం- రైతులకు చుట్టం

**రాయపర్తి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** భూభారతి చట్టం రైతులకు చుట్టమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మండల కేంద్రంలో రైతులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోసపోయారని దుయ్యబట్టారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం (అర్.ఓ.అర్.) పై అవగాహన సదస్సు నిర్వహించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు.




రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు. ఈ అవగాహన సదస్సులో వివిధ శాఖల అధికారులు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏవో వీరభద్రం ఇల్లంత వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ఎస్ ఎస్ చైర్మన్ రాయపర్తి కొండూరు రామచంద్రారెడ్డి,స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చెరువు శిఖం పై ప్రజావాణిలో కలెక్టర్ పిర్యాదు

**- అడ్డుకుంటున్న రైతుపై కేసులు, బెదిరింపులు ...**
**- న్యాయం చేయాలని అధికారులు కోరిన రైతులు**

**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** చెరువును అక్రమంగా పట్టా చేసుకోవడమే కాకుండా అంజయ్య బెదిరింపులకు పాల్పాడుతున్నదంటూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను ప్రజావాణిలో రైతులు పిర్యాదు చేశారు.బంజారా కుంటా శిఖం చెరువు తో చుట్టుప్రక్కల గిరిజనులు ఆధారపడి జీవిస్తున్నారని ఈ చెరువు లేకుంటే మాకు జీవనాధారం లేదని 40 కుటుంబాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డబ్బు,అధికార బలం తో మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ భయబ్రాంతులకు చేస్తున్నాడని రైతులు అంటున్నారు. గిరిజన రైతులు ఇంత ఆవేదన వ్యక్తం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? కాళ్ళకు గిరుకలు కట్టుకొని తిరిగిన కూడా ఉన్నత అధికారులు స్పందించక పోవడానికి కారణాలేంటి?అసలు ఏం జరుగుతుంది? అధికారులు అనేవాళ్ళు ఉన్నట్టా? లేనట్టా?అసలు ఈ చెరువు కథేంటో తెలుసుకుందాం.వివరాల్లోకి వెళితే ... జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని రెవెన్యూ గ్రామమైన లక్ష్మక్కపల్లి పరిధిలో బోడోనికుంట తండా గ్రామం కూడా ఒకటి.ఈ బంజారా కుంట శిఖం చెరువు ఈ గ్రామంలోనే(తండాలో) ఉంది.గ్రామం ఉమ్మడి గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు రామన్నగూడెం పరిధిలోకి వచ్చేది.అయితే ఈ గ్రామం రామన్నగూడెం లో ఉన్నప్పుడు ఈ బంజారా కుంట శిఖం చెరువు కబ్జాకు గురికాలేదు.అప్పుడు ఈ బంజారా కుంట చెరువు చుట్టుప్రక్కల రైతుకు జీవనాధారంగా ఉంది.ఒక్కమాటలో చెప్పాలంటే ఈ శిఖం చెరువు లేకుంటే చుట్టుపక్కల రైతులకు బ్రతుకు తెరువు లేదు.అలాంటి శిఖం చెరువు బోడోనికుంట తండా నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడ్డప్పుడే ఈ చెరువు కబ్జాకు గురైంది.ఈ చెరువు సర్వే నంబర్ 703 లో మొత్తం విస్తీర్ణం 9 ఎకరాల 32 గుంటలు ఉంటుంది.ఈ చెరువు చుట్టూ ప్రక్కల చాలా మంది గిరిజన రైతుల భూములున్నాయి.చెరువులో నీళ్ళు వస్తె సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు రైతులు.కాగా కాలకమేనా ఈ 9.32 గుంటలు ఉన్న చెరువు 7 ఎకరాల14 గుంటలు భూమిని తన అధికార బలం,డబ్బు బలంతో పర్రేపాటి పద్మ పేరుపై భర్త అంజయ్య అక్రమంగా పట్టా చేయించాడు.చెరువు శిఖం ను పట్టా చేసుకొని ట్రాక్టర్ తో చెరువును దున్నుతుండంగా అడ్డుకున్న స్థానిక రైతులను భయబ్రాంతులకు గురి చేస్తూ అక్రమంగా కేసులు పెట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రైతులు అంటున్నారు.శిఖం బంజారా కుంట చెరువు పై కోర్టు లో కేసు నడుస్తున్న కోర్టు ఆర్డర్ లెక్క చెయ్యకుండా స్థానిక అధికారులను మభ్యపెడుతూ ఇష్టం వచ్చినట్టు కబ్జా భూమిలో అంజయ్య కార్యక్రమాలు చేస్తున్నాడని



రైతులు ఆరోపిస్తున్నారు.చేరువులో నీటి నిల్వ లేక పంటలు పండక జీవనోపాధి పని కోసం వచ్చే ఉపాధి హామీ పనుల సైతం అడ్డుకుంటున్నారని ధరావత్ రవి, బాలు,రమేష్, రాం కోటి,శంకర్,పాండు భూక్యా సోంమ్లు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ బంజారా కుంట చెరువు శిఖం పై హైకోర్టు విధించిన ఆర్డర్ కాపీలను సైతం గత జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు, మండల ఎమ్మార్వోలకు ఇచ్చిన కూడా పట్టించుకుండా చూసి చూడనట్టు ఎంక్వయిరీలు చేపిస్తామని చెప్పి కాలయాపన చేస్తూ కాలం గడుపుతున్నారే తప్ప మాకు న్యాయం జరగడం లేదని రైతులైన ధరావత్ రవి, బాలు,రమేష్, రాం కోటి,శంకర్,పాండు భూక్యా సోంమ్లు తమ గోడును సోమవారం నిర్వహించిన జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ తో తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ విషయం పై ఉన్నత అధికారులు పగడ్బందీగా ఎంక్వయిరీలు చేపించి చెరువు శిఖం ను ,రైతులకు న్యాయం చేయవలసిందిగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

**- మెరుగు అశోక్, గడ్డం రవి**

**వరంగల్ తూర్పు ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి:** వరంగల్ తూర్పు నియోజకవర్గం ఏకాశిలానగర్ లోని ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన అడుప రిషికకు 35 డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి మేరుగు అశోక్ మరియు 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి,15000 రూపాయలు విద్యార్థినికి సహాయం అందజేశారు.మెరుగు అశోక్ మాట్లాడుతూ విద్యార్థినికి విద్య విషయం లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమం లో మేరుగు సుహాసిని,అంకతి అఖిల్, బుదారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## కాట్రపల్లి గ్రామంలో విషాదం..వడదెబ్బతో మహిళ మృతి



**సంగెం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** వడదెబ్బ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కాట్రపల్లి గ్రామానికి చెందిన గీసగోని శ్రీదేవి వయసు (36) ఈనెల 20న ఆదివారం మొక్కజొన్న కంకి విరవడానికి వ్యవసాయ పనులకు వెళ్లింది. పనుల వద్దనే వాంతులు,విరోచనాలు కావడంతో తోటి కూలీలు వెంటనే ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికి తీసుకువచ్చిన తర్వాత కూడా వాంతులు,విరోచనాలు కావడంతో 108లో వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రోజున తెల్లవారుజా మున మృతి చెందింది. మృతురాలికి భర్త,కుమారుడు,కుమార్తె ఉన్నారు. శ్రీదేవి మృతితో కాట్రపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం వెంట నే ఆదుకోవాలని గ్రామస్తులు కుల పెద్దలు ప్రభుత్వానికి విన్నవించుచున్నారు.

## సిరిమల్లె చెట్టు కింద రాగులమ్మ పాట చిత్రీకరణ



**చిట్యాల,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** వర్ధమాన గేయ రచయిత దాసరపు నరేష్ రచించిన "సిరిమల్లె చెట్టు కింద రాగులమ్మ "అనే పాట చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామ పరిసర ప్రాంతంలో పాట చిత్రీకరణ జరిగిందన్నారు. నరేష్ ఎన్నో పాటలు యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు సామాజిక నేపథ్యంలో సాగే పాట త్వరలోనే ఎన్ ఎస్ ఆర్ ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ పాటలో హీరో నాగునాయక్, హీరోయిన్ సత్య ఈషా, విష్ణు మహంకాళి,కెమెరా మెన్ శ్రీరాజు నాగేళ్ళ, ప్రొడ్యూసర్ లకావత్ రాములు సత్తమ్మ పర్యవేక్షణలో ఈ పాట రాబోతుందనీ అందరూ ఆ పాటను ఆదరించాలని నరేష్ కోరారు కార్యక్రమంలో స్థానిక తాడ్వాయి మండలమాజీ ఎంపీపీ నరేష్, రేణికుంట్ల సంతోష్, చింతల రమేష్ ,పుల్ల రవి, కాట్రేవుల ఐలయ్య, సరిగొమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


## మోడల్ స్కూల్ అమీనాబాద్ 27 ఏప్రిల్ న ప్రవేశ పరీక్ష




**చెన్నారావుపేట ఏప్రిల్21(ప్రజా జ్యోతి)**
రాష్ట్రవ్యాప్తంగా ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్ వెబ్ సైట్ అందుబాటులో ఉన్నాయి మండలంలోని ఆరవ తరగతి అడ్మిషన్ కోసం ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు వెబ్సైట్ నుంచి మీ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని 27 ఏప్రిల్ ఆదివారం రోజున అమీనాబాద్ మోడల్ స్కూల్లో నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు హాజరు కాగలరు అదేవిధంగా 7, 8 ,9 ,10 తరగతుల మిగిలి ఉన్న సీట్ల కోసం అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు కూడా ఆన్లైన్ వెబ్సైట్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని 27వ తారీకు నిర్వహించబోయే అడ్మిషన్ టెస్ట్ కు హాజరు కాగలరు ఆరవ తరగతి వాళ్లకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు 7 నుండి పదవ తరగతి వారికి మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది ఇంకా మీకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పాఠశాల ప్రిన్సిపల్ సి హెచ్ జ్యోతి ని సంప్రదించగలరు.

# బోనాల జాతరకు ముస్తాబైన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం

- ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బోనాల జాతర
- ఏప్రిల్ 23 బుధవారం సాయంత్రం నిర్వహణ
- పూర్తయిన ఏర్పాట్లు
- అధిక సంఖ్యలో భక్తులు బోనాల జాతకు రావాలని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట శివారు బెస్తం చెరువు వద్ద ప్రతిష్టించిన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ బాధ్యులు సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 23 బుధవారం ఉదయం 8 గంటలకు మహాగణాధిపతి పూజ, వైదిక పుణ్యాహవచనము, మండపారాధన, అమ్మ వారికి అభిషేకాలు, హెూమా లు, అలంకరణ, మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉన్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు రంగశాయిపేట గంగపుత్ర సంఘం నుండి భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఆడబిడ్డలు బోనాలు నెత్తిన పెట్టుకుని గంగపుత్ర సంఘం నుండి గాంధీ విగ్రహం, శివాలయం, రామాలయం, వాటర్ ట్యాంక్, నాయుడు పంప్ జంక్షన్ నుంచి బెస్తం చెరువు శ్రీ గంగమ్మ గుడికి చేరుతాయన్నారు.

ఇట్టి బోనాల జాతర ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై బోనాల జాతరను విజయవంతం చేయాలని కమిటీ బాధ్యులు కోరారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఎలుగు రామచందర్, ఉపాధ్యక్షులు బైరి మహేందర్, సెక్రటరీ ఎలుగు శ్రీనివాస్, కోశాధికారి దామేర వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు బైరి రామేశ్వర్, ఎలుగు సాంబే, పాకాల వెంకటస్వామి మరియు కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ ద్వారా రైతాంగానికి మరిన్ని సేవలందించాలి

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్**

**మరిపెడ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)**
ఆత్మ కమిటీ రైతులకు మరిన్ని సేవలందించే విధంగా చురుకైన పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు. మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మరియు 23 మంది డైరెక్టర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణ గల నాయకులకు మాత్రమే పదవులు వస్తాయని ఆ కోవలోనే రెండు దఫాలుగా నాకోసం నాతోపాటు కష్టపడిన సిపిఐ నాయకునికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని పార్టీ నాయకత్వానికి కూడా కష్టపడ్డ వారికి తప్పనిసరిగా ఫలితం ఉంటుందని అన్నారు. ఆత్మ కమిటీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో అన్ని మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు మరిన్ని సాంకేతిక విషయాలను చేరవేయాలని ఆ కమిటీకి సార్ధకత ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,ఎండ్లి రఘువీర్ రెడ్డి,కొం ఎల్లి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,అభినవరెడ్డి , మైనార్టీ నాయకులు అఫ్జల్,ఆల్వాల్ ఉపేందర్, కాలం రవీందర్ రెడ్డి,డీఏవో కార్యాలయ అధికారి మురళి,9 మండలాల వ్యవసాయ అధికారులు,ఏ ఏ ఓ లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**-రూ.17,500 నగదును అందజేసిన 1994-95 టెన్త్ బ్యాచ్ మిత్రులు**



**మరిపెడ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)**
వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసి మెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని స్నేహితులందరూ బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. మరిపెడ గ్రామానికి చెందిన మచ్చర్ల ఉప్పలయ్య (44) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చనిపోయిన మిత్రుడి కుటుంబాన్ని సోమవారం 1994-95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి మిత్రులు రూ. 17,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. మానవతా దృక్పథంతో తోటి మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్థులు అభినందించారు. ముందు తరం వారికి మీ స్నేహబంధం ఆర్థిక సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా మచ్చర్ల ఉప్పలయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి రమేష్,షేక్. తాజుద్దీన్,వంగవీటి కిరణ్,పోతుల గోవర్ధన్,మృతుడి కుటుంబ సభ్యులు,బంధువులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపండి

**- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే - ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 37, హెల్త్ సానిటేషన్ 09, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 14, టౌన్ ప్లానింగ్ 55, మంచినీటి సరఫరా 12, హార్టికల్చర్ 01 మొత్తం 128 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఏం హెచ్ ఓ డా. రాజేష్, టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి



**వర్ధన్నపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలని పారదర్శకత లోపిస్తే పేదల పక్షాన నిలబడి ఉద్యమాలు చేపడతామని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిద్దెపాక రవీందర్ మాట్లాడుతూ … రాష్ట్రంలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఎంపిక చేస్తున్నారన్నారు. లబ్ధిదారుల ఎంపిక పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని పేదవారిని గుర్తించి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. కాని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ వారికి ఇందిరమ్మ మొదటి విడతలో ఇండ్లు కటాయిస్తున్నమని అది మా అధిష్టానం నుంచే వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగంగానే చెబుతున్నారని ఇదే జరిగితే ఇండ్లు లేని పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. అదికారంలోకి వచ్చే వరకే పార్టీలు, ప్రభుత్వం ఏర్పాటు చేశాక అందరికీ ఒకేలా న్యాయం చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలలో ఉన్న అధికారులు పారదర్శకత పాటించాల్సిన బాధ్యత వారి పైన ఉందన్నారు. గ్రామ సభలలో లబ్ధి దారుల ఎంపిక చేస్తే ఎలాంటి అవకతవకలు జరగవని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లిస్ట్ లు బయటకు వచ్చాక ఏకపక్షంగా ఉంటే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసి ప్రజాసంఘాలు , వివిధ పార్టీలను కలుపుకొని ఇండ్లు లేని పేదల పక్షాన నిలబడి పోరాడుతామని వారు తెలిపారు. ఈ సమావేశం లో మాస్ రాష్ట్ర నాయకులు జనగాం శ్రీనివాస్ ,మాదిగ రాజకీయ పోరాట సమితి పొలిట్ బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

**పారదర్శకత లోపిస్తే పేదల పక్షాన ఉద్యమిస్తాం**
**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్)**
**వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్**

# పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ కార్యకర్తలందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపెట్టాలి.**
**ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి.**



**రాయపర్తి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి** సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటుగా జవాబు ఇవ్వాలి అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్ల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,పార్టీ భవిష్యత్తు ,కార్యచరణ పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు,పార్టీ నాయకులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని తెలిపారు,మీ గ్రామాలలో ఉన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని,స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు,రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ప్రచారాలను దిటు గా తిప్పి కొట్టాలని,పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పయనిస్తుందని,అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు,

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**-బీఆరెస్ యూత్ ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్**




**సంగెం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆరెస్ యూత్ మండల ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్ అన్నారు. సోమవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి 25వ రజతోత్సవ సభ చలో వరంగల్ వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది. గ్రామ యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నర్సరీ నుండి ఒకటవ తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లయన్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఉన్నత విద్యలో జరిగే సన్మానాలు, సత్కారాల గురించి తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల ఉత్సాహం కలిగి ఆసక్తి కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల యొక్క విద్య పట్ల ఆసక్తి పెరిగి పిల్లలపై శ్రద్ధ చూపుతారని తెలియజేశారు. విద్యార్థులకు ఉన్నత విద్యలో, మంచి విద్యా ప్రమాణాలతో పురోగతి చెందడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు తస్లీమా, కృష్ణవేణి, బజ్జురి రజిత, నుస్రత్, పూర్ణిమ, శిల్ప, సాలేహా తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ పాఠశాలను నూతనంగా ప్రారంభించిన ఎమ్ఈఓ



**బయ్యారం,,ఏప్రిల్ 21. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తూరు హెచ్ సి,కొత్త ఇర్సులాపురం గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల నుండి పిల్లలు లేక మూతపడ్డ పాఠశాలను సోమవారం బయ్యారం మండల ఎమ్ఈఓ దేవేంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభించారు. నూతనంగా 23 మంది విద్యార్థులతో ఆ పాఠశాల పునః ప్రారంభమైంది. ప్రభుత్వ అధ్యాపకులు బానోత్ రాజు,బేబీ దంపతులు తమ సోషల్ సర్వీస్ లో భాగంగా మండల ఎంఈఓ ని కో ఆర్డినేషన్ చేసుకొని గ్రామాలలో పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తు సుమారు రెండు వారాలు డోర్ టు డోర్ ప్రచారం చేసి విద్యార్థుల ఇంటికి వెళ్లి పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రు నాయక్, ఇరుసులాపురం ఎచ్ఎమ్ శోభన్,రాజు, రామకృష్ణ ,గోవర్ధన్, వెంకటేశ్వర్లు,బేబీ,గ్రామ పెద్దలు ఐలన్న,వీరన్న కృష్ణ,నరేష్, లింగన్న,లివిన్ విజయ,అరుణ, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్లలో జరిగిన అక్రమాలపై చర్యలేవి?

**-టి పి టి ఎఫ్ జిల్లా శాఖ డిమాండ్**




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** జిల్లా విద్యా శాఖలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ (డిప్యూటేషన్లు) లో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయని వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గత ఫిబ్రవరి 03వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా డెప్యూటేషన్ లపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటామని, విచారణ అధికారిగా డిఆర్ఓ ను నియమించడం జరిగింది. కానీ విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న ఇంతవరకు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై సోమవారం టి పి టి ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ మాట్లాడుతూ వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. డిసిఇబి లో అనేక అవకతవకలకు పాల్పడ్డాడని ఆరోపణలు వస్తున్న ప్రస్తుత డిసిఇబి సెక్రెటరీపై సమగ్ర విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్టేషన్ పై పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే సంబంధిత పాఠశాలలకు పంపించి వేయాలి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించి వేతనాలు ఇతర బిల్లులకు సంబంధించి జరుగుతున్న తాత్సారాన్ని అరికట్టాలి. ఎయిడెడ్ సెక్షన్ లో జరిగే అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి. ఎయిడెడ్ సెక్షన్ ను సమూల ప్రక్షాళన చేయాలి. ఎయిడెడ్ లో రిటైర్ కాబోయే ఉపాధ్యాయుల బెన్ఫిట్స్ వెంటనే మంజూరు చేసి పెన్షన్ ప్రతిపాదనలను ఆరు నెలల ముందుగానే పంపుకునే వెసులుబాటు కల్పించాలి. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న సర్వీస్ పర్సన్ లకు ఒక్క నెల వేతనం మాత్రమే ఇవ్వడం జరిగింది. వెంటనే మిగతా పది నెలల వేతనాన్ని మంజూరు చేయాలి. రిటర్మెంట్ కు దగ్గరలో ఉన్న ఏయిడెడ్ ఉపాధ్యాయుల ఆదాయపన్నును వేతనంలో నుంచి మినహాయించరాదని అన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ నిర్వహణ పక్కాగా చేపట్టాలి

-నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ పరిధి బీట్ బజార్ ప్రాంతంలో సోమవారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి శానిటేషన్ స్థితి గతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సి పి రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, టీ పి ఎస్ అనిల్, జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షునికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఏప్రిల్ 21 ,ప్రజా జ్యోతి**
రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ - రాధా పెళ్లి రోజు సందర్భంగా సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ యూత్ నాయకులు, ఉప్పల సింహాద్రి, ఎల్ల స్వామి, సంతోష్ గౌడ్, గాంధీ నాయక్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు యోగ శిక్షణ



**మహాముత్తారం,ఏప్రిల్ 21. ప్రజాజ్యోతి**
మండలంలోని పెగడపల్లి గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు యోగ శిక్షణ తరగతులను యోగ శిక్షణ నిపుణులు వావిలాల కిష్టయ్య ఏర్పాటు చేసి రెండు రోజుల నుండి శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ వావిలాల కిష్టయ్య మాట్లాడుతూ యోగ చేయడం వలన శారీరకంగా శ్రమను, మానసిక ఒత్తిడిని తగ్గించు కోవడానికి అంతేకాక గతంలో పట్టణాలకే పరిమితమైన గుండె పోటులు నేడు పల్లెప్రాంతాలనికి కూడా వ్యాపించినది ఇది దురదృష్టకరం, కానీ యోగ సాధన ద్వారా గుండె జబ్బులను నయం చేసుకునే విధానంను, మానసిక ఒత్తిడిని తగ్గించు కోవడం కొరకు, శ్రమను మర్చిపోయి హాయిగా నిద్రపోవడం, ప్రశాంత జీవనం గడుపడం కొరకై యోగ ఉపయోగాలు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు సైతం యోగ ద్వారా కలిగే ప్రయోజనలు పొందడం కొరకై దీన్ని ఏర్పాటు చేసినట్లు యోగ మాస్టర్ కిష్టయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

- దీక్షకు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ గత ఎనిమిది రోజులుగా నగరంలోని దేశాయిపేట లక్ష్మీటౌన్షిప్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇట్టి రిలే నిరాహార దీక్షలకు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, జిల్లా సీనియర్ నాయకులు శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు పాల్గొన్నారు. ఈ దీక్షలను ఉద్దేశించి చిలువేరు రవీందర్ మాట్లాడుతూ జర్నలిస్టు సోదరులు న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అదేవిధంగా జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తున్న జర్నలిస్ట్ సోదరుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతూ వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్నరామసముద్రం చెరువు

# శిఖం భూములను కాపాడాలి

నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలి

ప్రజావాణిలో కలెక్టర్, తహసిల్దార్ కు మాల సంఘం ఆధ్వర్యంలో వినతి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 21**
గణపురం మండలంలోని చెల్పూర్ శివారులో ఉన్న రామ సముద్రం చెరువు శిఖం భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఆ భూములను నిరుపేద కుటుంబాలకు కేటాయించాలని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి ప్రజావాణిలో చెల్పూర్ మాల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడంతో పాటు గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి మండల ప్రజావాణిలో వినతిని అందజేశారు. చెరువును ఆనుకొని ఉన్న భూమిని ప్రభుత్వం క్రీడాప్రాంగణానికి కేటాయించిందని ఎలాంటి అనుమతి లేకున్నా కొందరు వ్యక్తులు ప్లాట్లుగా చేసి కబ్జా చేస్తున్నారని (చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్) లో సుమారు ఎకరం భూమిలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ, తాజా ప్రజా ప్రతినిధుల అండదండలతో ప్లాట్లుగా చేసి ఎలాంటి అనుమతులు లేకున్నా ఇండ్లు నిర్మించడమే కాకుండా కాకుండా ప్లాట్లను విక్రయం చడం జరుగుతుందన్నారు. గతంలో మాధవరావు పల్లి ప్రక్కన ఆనుకొని ఉన్న భూమిలో తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్న భూమిలో నిరుపేద కుటుంబాలు సుమారు 140 గుడిసెలు వేసుకోవడం జరిగిందని అట్టి గుడిసెలను రెవెన్యూ అధికారులు గ్రామపంచాయితీ అక్రమంగా పర్మీషన్స్ లేకుండా వేయడం సరికాదని గుడిసెలను తొలగించడం జరిగిందని ప్రస్తుతం కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వినతిలో విజ్ఞప్తి చేశారు.

# ముదిరాజుల హక్కుల కోసం పాదయాత్ర

ముదిరాజులను బిసి-డి. నుండి బిసి- ఏ లో చేర్చాలి

తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్

ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు పులిగుజ్జ వెంకన్న

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ ల ఆత్మగౌరవ పాదయాత్ర ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అమ్మవార్ల సన్నిధిలో నుండి పాదయాత్ర మొదలు పెట్టామని,తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ అన్నారు. పాదయాత్రలో భాగంగా నాలుగవ రోజు ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా దారం యువ రాజ్,పులిగుజ్జు వెంకన్నలు మాట్లాడుతూ...తెలంగాణలో అత్యంత ప్రాచీన,అధిక జనాభాగల కులమైన ముదిరాజ్,తెనుగోళ్ళు,ముత్తరాసి అయిన ఎన్నో ఏండ్లుగా సమాజంలో అన్ని రంగాలలో వెనకపడ్డామని, తెలంగాణ ప్రాంతంలో2014 ఆగస్టు నెలలో చేసిన కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ జనాభాలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభాగా వెనుకబడిన తరగతులలో దాదాపు 10 శాతం మొత్తం జనాభాలో 13 శాతం నుండి 14 శాతంగా పేర్కొనబడిందని తెలిపారు. ముదిరాజ్ కులంలో కొంతమంది మత్స్య వృత్తి,తోటల పెంపకం,ఇతర వృత్తులపైన కూడా జీవనం సాగిస్తున్నారని,మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో దుర్భరమైన పరిస్థితులలో తమజీవనాన్ని కొనసాగిస్తూ ఉన్నవిషయాన్ని పాదయాత్ర రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తంలో మీరు ఇచ్చిన హామీలు మా వర్గాలలో కొంత విశ్వాసాన్ని కలుగచేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఏడాదన్నర పూర్తైన సందర్భంగా మా సమస్యల పరిష్కారం కొరకకై దృష్టి సారించవలసిందిగా కోరారు. అభయహస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం ముదిరాజ్,ముత్తరాసి/తెనుగోళ్ళను బిసి-డి నుండి బిసి-ఏలోకి పునరుద్ధరణ చేయాలని,సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బిసి కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీచేసినందున తెలంగాణ బిసి కమీషన్ కు తగిన ఆదేశాలు జారీచేసి బిసి - ఏ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చెరువు కుంటలపై, మత్స్యసంపదపై తెనుగు, ముత్తరాశి,/ముదిరాజ్,బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపు మైన ఆదేశాలు జారీ చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడితో సంక్షేమ పథకాలు చేపట్టాలన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోరును ఏర్పాటుచేసి తగిన నిధులు కేటాయించాలని,దానికి ఒక ముదిరాజు మాత్రమే చైర్మన్ గా నియమించాలని అన్నారు. తెలంగాణ మత్స్య అభివద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు,జరిపి చైర్మన్ పాలక మండలిని నియమించాలని అన్నారు. 50 ఏండ్లు నిండిన చేనేత కార్మికులకు,గౌడ కులస్తులకు ఇచ్చినట్లుగానే ముదిరాజ్ మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని,ఈ సందర్భంగా అన్నారు. విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న కారణంగా ముదిరాజ్ ల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలి చేపట్టాలని,లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానబోయిన అశోక్,ఏర్ల వెంకన్న,కలాలి అనిల్, బండి రాజు,మాజీ ఉప సర్పంచ్ రాజు,బండి రాజమొగిళి,గంగుల సాంబయ్య,అలువాల ఐలయ్య, గుండి అనిల్, పడిగె పెద్దన్న,గాడిచర్ల రమేష్,హరీష్,హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల సత్వర పరిష్కారానికి "భూ భారతి"

**-భూమి ఉన్నప్రతి ఒక్కరికీ 'భూ భారతి' చట్టంతో న్యాయం**

**పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :**
భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం "భూ భారతి" చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. సోమవారం, జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారన్నారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ – 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారి పోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ రాములు, తహసీల్దార్ లు నాగేశ్వరచారీ, చంద్రమోహన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ



**చిట్యాల ఏప్రిల్ , 21(ప్రజాజ్యోతి):**
, మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ వెలుగు బాలికల గురుకుల పాఠశాలలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ జరిపారు. సోమవారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి ఆధ్వర్యంలో రిటైర్డ్ డిడబ్ల్యు ఓ అధికారి చిన్నయ్య ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీజ చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి19

## రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలి

**భూపాల్ పల్లి జిల్లా పెన్షనర్ సంఘం అధ్యక్షులు బోనాల రాజమౌళి**



**గణపురం ఏప్రిల్ , 21(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో భూపాల పల్లి పెన్షనర్స్ అధ్యక్షులు బోనాల రాజమౌళి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జరిగే రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు రిటైర్డ్ పెన్షనర్స్ సోదరి సోదరీమణులారా ఈనెల 29 తారీకు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా నలో పాల్గొని మన డిమాండ్స్ అన్ని నేరవెర్చాలని అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం ఏప్రిల్ , 21 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు భూపాలపల్లి పోలీస్ శాఖకు చెందిన ఆరెల్లి విష్ణువర్ధన్ లలిత దంపతుల కుమారుడు రుద్రాన్స్ వర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దాన బస్తాలను అందజేశారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన
# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ఏప్రిల్ , 21(ప్రజాజ్యోతి):**
సోమవారం ఉదయం భూపాలపల్లి నియోజక వర్గం ఘనపూర్ మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి వెళ్ళే మార్గంలో (వెల్తుర్లపల్లి క్రాస్ నుండి సీతారాంపూర్) బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వర్షాల వలన మోరంచ వాగు ప్రవహించి అటు వెళ్ళు గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. చాలా సంవత్సరాల నుండి ఈ సమస్య ఉంది. గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ఈ సమస్యను పరిష్కారం కోసం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బ్రిడ్జికి సుమారు 15 కోట్ల రూపాయలతో మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు,అధికారులకు సూచించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే పలు గ్రామాలకు రాకపోకలకు రవాణా సౌకర్యాలు సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు ఆయా గ్రామాల ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాండలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న వరంగల్ జిల్లా వాసి అనిల్ కుమార్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఉగాండ దేశంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామానికి చెందిన గరికపాటి అనిల్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు గారు చేసిన అభివృద్ధి గుర్తు చేసుకున్నారు. ఉగాండలోని టీడీపీ అభిమానులు,కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, శేషు. బాను,నవీన్, కళ్యాణ్,భరత్ చంద్ర, శివకోటి రెడ్డి, వెంకటేష్,సింధూర, శిరీష, సుస్మిత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

-నైపుణ్యత, అనుభవము కల ఉపాధ్యాయులు.

-ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలి.

-ఏ ఐ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

-ఘనంగా కొండూరు పాఠశాలలో వార్షికోత్సవం.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**రాయపర్తి, ఏప్రిల్ 21 ,ప్రజాజ్యోతి**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారంజడ్పీహెచ్ఎస్ కొండూరు పాఠశాలలో జరిగిన స్కూల్ డే ప్రోగ్రాంకు(వార్షికోత్సవము) కార్యక్రమానీకి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత వ్యవహరించగా. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , విశిష్ట అతిథిగా డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ మరియు ముఖ్య సందేశకుడుగా రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ ఎస్ వి ఎన్ శర్మ విచ్చేసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఎంపీపీ స్కూల్ కొండూరు పాఠశా లలో ఏఐ ల్యాబ్ ను ప్రారంభించారు .పీఎం కొండూరు పాఠశాల లో స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రతిభా పాటవాలు , నైపుణ్యతగల ఉపాధ్యాయులు ఉన్నారని వీరి సేవలను తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లో చదివించడం ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు. డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కొండూరు పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని ప్రభుత్వము ఎన్నో పథకాలను అందజేస్తున్నందున నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలే మిన్న అని కొనియాడారు. ప్రొఫెసర్ ఎస్ఎస్వీఎన్ శర్మ గణితం యొక్క ప్రాధాన్యతను భావి జీవితానికి తార్కిక జ్ఞానము విశ్లేషణాత్మక జ్ఞానానికి గణితం ఎంతో ముఖ్యమన్నారు. భయం లేకుండా గణితం నేర్చుకునే మెలుకువలను తన జీవితానుభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్ ,రాయపర్తి ఎంపీడీవో కిషన్ , రాయపర్తి మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ,వరంగల్ ఏ ఎం ఓ సుజన్ తేజ , వరంగల్ డిసిఇబి కార్యదర్శి శ జి కృష్ణమూర్తి కొండూరు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్ పాఠశాల స్థలదాత రత్నాకర్ రెడ్డి ఆప్ కమిటీ చైర్మన్ అభేదాబేగం గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, సోమిరెడ్డి, ఎల్లయ్య, ప్రవీణ్ రెడ్డి సంతోష్, జయసుధలు పాల్గొన్నారు అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామ్ రెడ్డి,ఆచార్య, సత్యనారాయణ , రఘు,వెంకటరమణ , శ్యాంసుందర్ , శ్రీదేవి , అనిత రాణి ,నాగరాజు , స్వామి,శివకుమార్ , రాధిక లు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మీ ప్రసన్న, ఆయేషా యాస్మిన్,రజినీకాంత్, అరుణ, అనిత. గౌతమి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరాపార్క్ వద్ద ఏజెన్సీ ఇసుక సొసైటీల ధర్నా

-కార్పొరేట్ కంపెనీలకు ఇసుక క్వారీలను కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోంది

-ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపాటు

-వినియోగదారుల దారులపైన భారం పడే ప్రమాదం ఉంది

-ప్రభుత్వ ఖజానాకు గండి పడే అవకాశం

-ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసీ జేఏసి చైర్మన్ సొగబోయిన పాపారావు

-పేసా,ఎల్టిఆర్ చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వం

-నూతన ఇసుక విధానంతో ఆదివాసీలకు అన్యాయం జరుగనుంది

-షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే

-సమతా జడ్జిమెంట్ ని ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-ఏజెన్సీలో పేసా గ్రామసభలదే అంతిమ నిర్ణయం

-మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్



**వెంకటాపురం, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం షెడ్యూల్ ప్రాంతంలోని నీళ్లు,నిధులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బంది పోట్ల వలే దోచు కుంటున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. సోమవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక పరస్పర సహకార సంఘాలు ధర్నా కార్యక్రమం నిర్వహించాయి. ఏజెన్సీ జిల్లా అయిన ములుగు జిల్లాలోని వెంకటాపురం,వాజేడు,మంగోఎట, ఏటూరు నాగారం, కన్నాయి గూడెము మండలాలకు చెందిన ఇసుక సొసైటిలు ధర్నా కార్యక్రమం పాల్గొన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గోదావరి నదిలోని ఇసుకను కారుచౌకగా ప్రభుత్వం కాజెస్తోందని నర్సింహామూర్తి ఆరోపించారు. ప్రభుత్వం తేనున్న నూతన ఇసుక పాలసీ షెడ్యూల్ చట్టాలు అయిన ఎల్. టి. ఆర్, పేసా చట్టాలను కాల రాసి,ఆదివాసీల కు అన్యాయం చేసేలాగా ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైన్స్ అండ్ మినరల్స్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్(ఎంఎంఆర్డి)చట్టం లోని సెక్షన్ 11(5)ప్రకారం ఐదో షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వం లేదా ఇతర వ్యక్తులు మైనింగ్ చేసే అధికారం లేదని చెప్తోందని తెలిపారు. ఎల్టిఆర్ చట్టం లోని సెక్షన్ 3(1)(ల్యాండ్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్ )ప్రకారం ప్రభుత్వం లేదా ఇతరులు ఎటువంటి మైనింగ్ అధికారాలు కలిగి లేరని చట్టం చెప్తోందన్నారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం లేదా ఇతరులు మైనింగ్ చేసే అధికారం కలిగి లేరని,ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమతా వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో దేశ సర్వోన్నత రాజ్యాంగ ధర్మాసనం జడ్జిమెంట్ ఇచ్చిందని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. షెడ్యూల్ ఏరియాలో గిరిజన సహకార సంఘాలకు మాత్రమే మైనింగ్ చేసే అధికారం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన ఇసుక పాలసీవల్ల గిరిజన సహకార సంఘాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. కార్పొ రేట్ కంపెనీలకు మైనింగ్ అనుమతులు ఇచ్చే విధంగా నూతన విధానాన్ని రూపొందించారని, నూతన ఇసుక పాలసీని షెడ్యూల్ ఏరియాలో అమలు చేయవద్దని ప్రభ్యత్వాన్ని కోరారు. ఇది రాజ్యాంగ వ్యతిరేఖ చర్య అన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండి ప్రభుత్వ ఖజానాకు ప్రతి యేటా ఇసుక నుండి రెండు వేల కోట్ల రూపాయలు చేరుతొందని తెలిపారు. 2013 లో అప్పటి ధరలకు అనుగుణంగా ఒక క్యూబిక్ మీటర్ కు రెండు వందల ఇరవై రూపాయలు నిర్ణయించారని అన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక క్యూబిక్ మీటర్ కు 450 రూపాయలకు పెంచాలని గిరిజన సహకార సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా క్యూబిక్ మీటర్ కు 600 రుపాయలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మైనింగ్ ద్వారా సీనరేజ్ ముప్పై శాతం వస్తోందని అన్నారు. సీనరేజ్ నిధులను గత ప్రభుత్వం డి. ఎం. ఎఫ్. టి(డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫండ్ )గా మార్చి ఆ నిధులను జిల్లాలోని అన్ని మండలాలకు కలెక్టర్ వినియోగిస్తున్నారని తెలిపారు. డీ. ఎం. ఎఫ్. టి ని రద్దు చేసి ఇసుక మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంత స్థానిక గ్రామపంచాయతీలకు సీనరేజ్ నిధులను కేటాయించడం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు. ఇసుక తీయడం ద్వారా భూ గర్భ జలాలు అడుగంటి పోతున్నాయని,స్థానికంగా త్రాగు,సాగు నీటి బోరు బావులు ఎండి పోతున్నాయని తెలిపారు. దీన్ని ఆదిగమించడానికి నీటి కుంటలు కట్టడం, చిన్న ప్రవాహాలకు అడ్డుకట్ట వేయడం,ఇంకుడు గుంతలు తవ్వించడం వంటి కార్యకలాపాలు చేయడం ద్వారా భూ గర్భ జలాలను స్థిరకరించ వచ్చని తెలియజేసారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో పేసా గ్రామసభ లదే అంతిమ నిర్ణయం అన్నారు. కార్పొరేట్ లకు మైనింగ్ అనుమతులు ఇస్తే వినియోగదారుడి మీద అధిక భారం పడుతుందని అన్నారు. పేసా చట్టాన్ని ఉల్లంఘించి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలనే ప్రభుత్వ ఆలోచన విరమించు కోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న విధానాన్ని కొంసాగించాలని,దీని ద్వారా మాత్రమే ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. నాలుగు ఏళ్ల నుండి ఇసుక బిల్లులు ఇవ్వక పోవడంతో గిరిజన సొసైటిలు అప్పుల ఊబిలో కూరక పోయామని అన్నారు. పాత బిల్స్ తక్షణమే మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు . సొసైటీ సభ్యులకు జీతబాత్యాలు చెల్లించాలని అన్నారు. ఎల్. టి. ఆర్, పేసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ,కాంట్రాక్టర్ విధానం ద్వారా ఇసుకను తరలించుకు పోవాలని చుస్తే ఏజెన్సీ ప్రాంతం నుండి ఒక్క ఇసుక రేణువు కూడా తీసుకో పోనిచ్చే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం లో ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్య అతిథి ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్ డి స్కాలర్ ఆదివాసీ జేఏసి చైర్మన్ సొగ బోయిన పాపారావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఆస్తిత్వంపైన అభివృద్ధి పునాదులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కాళ్ళ క్రింద ఉన్నా ఆదివాసీలు ఎప్పటికి పేదవాళ్లే అన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర,జాతీయ నాయకులు మేడి రమణ,నందూరి నర్సింహా,దళిత బహుజన విద్యార్థి సంఘం నాయకులు నవీన్ రాజ్ తమ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. దళితులు ఊరి చివరన ఉంటే ఆదివాసీలు మాత్రం ఆధునిక సమాజానికి దూరంగా ఉంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు చిడెం వివేక్ ఈ ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపారు. దేశంలో అత్యంత అన్యాయానికి గురయ్యేది ఆదివాసీలు మాత్రమే అని ఆయన అన్నారు. ఆదివాసీ నాయకులు ముర్రం రాజేష్,కుంజ మహేష్,ముర్రం రామలక్ష్మి,వాసం రజని,సుభద్ర,జ్యోతి,కుమారి, పద్మ,చిలకమ్మా ఏజెన్సీ మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

-ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**వాజేడు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోగల జిల్లా పరిషత్, మండల పరిషత్, కెజిబివీ, గురుకుల, ఆశ్రమ, మండలంలోని అన్ని పాఠశాలలకు వివిధ క్రీడలకు సంబంధించిన క్రీడ సామాగ్రి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆట, పాటలు కూడా ముఖ్యమని, ప్రభుత్వం పిల్లల శారీరక అభివృద్ధి కొరకు ప్రతి పాఠశాలకు క్రీడ సామాగ్రిని కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేసిందని, ఆ నిధులతో మండలం లోని ప్రతి పాఠశాలకు కావలసిన నాణ్యమైన క్రీడా సామాగ్రిని తెప్పించి పంపిణీ చేయడం జరిగిందని, ఈ క్రీడా సామాగ్రిని ఉపాధ్యాయులు సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని పాఠశాలలకు, మండలానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బోదెబొయిన శ్రీనివాస్, దేవదానం, భావ్ సింగ్, ఇమ్రాన్, మనోజ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌పై జేఏసీ, మహిళా సంఘాల పోరుయాత్ర




**-యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**భీమదేవలపల్లి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి...**

డ్రగ్స్ పై జేఏసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పారి యాత్రను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించారు. మండలంలోని మాణిక్యాపూర్, గాంధీనగర్, రత్నగిరి, వంగర రంగయ్య పల్లి, గ్రామాలలో జేఏసీ, మహిళా సంఘాలు చేపట్టిన డ్రగ్స్ నిర్మూలనా పోరు యాత్రను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాణిక్యాపూర్ లో సోమవారం ప్రారంభించారు. ఏప్రిల్ 21 నుండి 5 రోజుల పాటు మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, డ్రగ్స్ కల్చర్ పట్టణాల నుంచి పల్లెలకు వ్యాపించడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు బానిసలుగా మారుతున్నారని అన్నారు. డ్రగ్స్ వల్ల నియంత్రణ కోల్పోయి, మంచి, చెడు విచక్షణ కోల్పోతారని అన్నారు. ప్రజలు మేల్కొని డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగులు లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని అన్నారు. అంతకుముందు ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ, డ్రగ్స్ అతి తక్కువ సమయంలో ఎక్కువగా వ్యాపించిందని, యువతలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా హై స్కూల్ విద్యార్థుల నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు డ్రగ్స్ కల్చర్ వ్యాపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ముక్కెర రాజు, ఏపీఎం దేవానంద్, మాజీ ఎంపిటిసి గోపి శర్మ, ఆనందం, ప్రవీణ్, మురళి, డాక్టర్ ఏదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, బేరే యాదగిరి, గాండ్ల పద్మ, మేకల వీరన్న యాదవ్, బొలిశెట్టి శివయ్య, కేడం లింగమూర్తి, అనుమాండ్ల విద్యాసాగర్, సిడిపిఓ స్వరూప, మహిళా సంఘాల సభ్యులు, వివోలు, వివోఏలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల పాదయాత్రకు మద్దతు తెలిపిన బొమ్మకంటి రమేష్‌వర్మ

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ముదిరాజ్ కులస్తులను బిసి -డి నుండి బిసి -ఏలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపకుడు దారం యువరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర సోమవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారి పాదయాత్రకు తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ ల న్యాయమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ పాదయాత్రకు మద్దతు తెలిపిన వారిలో బొమ్మకంటి రమేష్‌వర్మతో పాటు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొచ్చు సమ్మయ్య, డివైఎఫ్ ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కలువల రవీందర్ తదితరులు ఉన్నారు.



# గాలి దుమారానికి ఎగిరిపోయిన రేకులు...

**-ఇల్లు మంజూరు చేయాలంటూ బాధితురాలు ఆవేదన**



**డోర్నకల్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)...** మండలంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో చిలక అంబిక అనే వ్యక్తి ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయి గోడలు కూలిపోయాయి. ఇంట్లో విలువైన వస్తువులు ధ్వంసం అయ్యాయని తాము నివసించడానికి కనీసం గూడు లేకుండా పోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమకు ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను బాధితురాలు అంబికా కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025



**కొత్తగూడ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ – 2025, చట్టంన్నారు జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం కొత్త గూడ, గంగారం మండలల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణ, స్థానిక తహసిల్దార్లు రమాదేవి, సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్ బి. అప్పారావు, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించిపిపిటి, చదివి రైతుల కు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయో గ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బం దులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు, పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభు త్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలా ంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవె న్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అన్నారు.

# ఏజెన్సీలో కబ్జాకు గురవుతున్నప్రభుత్వ భూములు

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- టీ.బి.ఏ.ఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు**



**వెంకటాపురం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కార్యాలయంలో సోమవారం కోరం ప్రసాద్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీబీఏఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలం వీరభద్రవరం(జెడ్)అంకన్న గూడెం(జెడ్)రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కొందరు గిరిజనేతరులు కబ్జా చేసి బినామీ పేర్లతోటి అక్రమ పట్టాలను పొందారని, వాటిపై విచారణ జరిపి అక్రమ పట్టాలను రద్దు చేయాలని రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు. అలాగే వెంకటాపురం, వాడగూడెంలో 1/70 చట్టానికి తూట్లు పొడిచి గిరిజనేతరులు గుడిసెలేస్తుంటే రెవిన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకండా ద్వంద వైఖరి వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఆదివాసి చట్టాలను ఏజెన్సీ ప్రాంత భూ హక్కులను పరిరక్షించాల్సిన రెవిన్యూ యంత్రాంగం పరోక్షంగా నీరు కారుస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గిరిజనేతరుల ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకొని అక్రమంగా నిర్మించిన గుడిసెలను తొలగించి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పూనెం నాగరాజు, తాటి శ్రీనాథ్, కోరం ప్రసాద్, పూనెం పవన్ కుమార్, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**-మానవత్వం చాటుకున్నయువకులు**



**వెంకటాపురం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేదలైన బంద రాము కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిసి అదే గ్రామానికి చెందిన యువకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేంద్రలు బంద రాము కుటుంబ సభ్యులకు సోమవారం రూ.5000 అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కిరి రాజు, మంచర్ల నాగరాజు, బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్, ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్, బట్ట పురుషోత్తం, బట్ట చిరంజీవి, మాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల సంక్షేమంకై వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**



**పాలకుర్తి ఏప్రిల్ 21/ప్రజా జ్యోతి/**

హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో హమాలీలకు స్థలం కేటాయించి అడ్డ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో హమాలీల సమావేశం నాగన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సామాజిక భద్రత. సంక్షేమ పథకాలు అందించ లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలీల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, హమాలి కార్మికులందరూ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లను తీసు కొచ్చిందన్నారు. లేబర్ కోడ్లు కార్మికులకు నష్టం చేస్తాయని,ఈ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే 20 న దేశంలో కేంద్ర కార్మిక సంఘాలు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని కార్మికు లందరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఏనుగ తల వెంకన్న, ఎడవెల్లి కుమార్, ఎండి మైబు, గాదపాక ఎల్లయ్య, పర్శా రాములు, పెద్దపురం, కరీం, శ్రీను, భాస్కర్, టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి..**

.. మనం పాతికేళ్ల తర్వాత ఎలా ఉంటాము, ముసలితనం వస్తే మన ముఖం ఎలా ఉంటుంది. చిన్నప్పుడు నాతో కలిసి గోళీలు ఆడుకున్న అశోక్, ఎత్యం, రాజు ,సుధాకర్, రాజిరెడ్డి సంపత్రెడ్డి, తిరుపతి ఇప్పుడు ఎలా ఉండి ఉంటారు. అప్పట్లో నేను రోజూ ఆటపట్టించిన సునీత, మంగమ్మ, మంజుల, రజితలు ఇంకా అలాగే ఉన్నారా. ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తుంటారు. ఎందుకంటే ఇవన్నీ బాల్య జ్ఞాపకాలు. ప్రస్తుత ఆన్లైన్ యుగంలో ఏఐ యాప్లు వచ్చాయి. వాటిలో మన ఫోటో అ-ప్లోడ్ చేస్తే భవిష్యత్లో మనం ఎలా ఉంటామో చెప్పేస్తాయి. ఇలాంటి యాప్స్ ఎన్ని వచ్చినా అప్పటి స్నేహితులను కలిసి వారితో ముచ్చటిస్తూ అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటుంటే ఆ అనుభూతి వర్ణణాతీతం. తాజాగా 2005.06 పదవ తరగతి వరకూ కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. చిన్నప్పటి స్నేహితులను కలుసుకొని ఆనాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పి భవిష్యత్ను తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు. ,, **...గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు...**

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2005 ..06 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థుల కలయిక మండలంలోని కొత్తకొండ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో గల కళ్యాణ మండపంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సదస్సు నిర్వహించుకున్నారు.. పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదివి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 20సంవత్సరాల వెనక్కి వెళ్లిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్కసారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయసత్కారం చేశారు. అందరూ ఒక్కచోట కలిసి భోజనాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వవిద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయల్దేరారు.

# డిజిటల్ కంప్యూటర్ విద్య ప్రారంభించిన ఎంఈఓ

**నర్సంపేట, ఏప్రిల్ , 21 (ప్రజాజ్యోతి):**

నర్సంపేట మండలంలోని ఎంపీపీ ఎస్ గురిజాల పాఠశాలలో ఏఐ ఆధారిత డిజిటల్ కంప్యూటర్ విద్య తరగతులను నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ఆశయంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నదని అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు ఏఐ ఆధారిత డిజిటల్ సాంకేతిక విద్యను అందించి వారిలో అభ్యసనా సామర్థ్యాలను అభివృద్ధి పరచాలని అన్నారు భాషా గణిత శాస్త్రాల బోధనను సులభతరం చేసి చిన్నారి విద్యార్థిని విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకై కృషి చేయడం కోసం ఈ ఏఐ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మ్స జెడ్ పి హెచ్ ఎస్ గురజాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్పిత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు పీ పార్థసారథి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు జి



సాంబయ్య పేరెంట్స్ ఉపాధ్యాయులుఏ చంద్రమౌళి , రమా మేడం, ఏ లక్ పతి, సిహెచ్ రజిని ఏ స్రవంతి, ఎం కనక స్వామి, ఏ సురేష్, ఎల్ కల్పన, శ్రీజ, ప్రియాంక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి ని అభివృద్ధి చెయ్యాలని కలెక్టర్ కి వినతి

**-హసన్ పర్తి అభివృద్ధి కమిటీ**

**హసన్ పర్తి, ఏప్రిల్- 21(ప్రజాజ్యోతి):**



హసన్ పర్తి అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్, కన్వీనర్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజావాణి యందు వరంగల్ నగర కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఎల్లాపూర్ బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు డివైడర్ ఏర్పాటు చేయాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని, ఈ మధ్య జరిగిన వరస సంఘటనలలో పదుల సంఖ్యలో ప్రయాణికుల మరణాలు సంభవించాయని తక్షణమే రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరడంతో పాటు హసన్ పర్తి పెద్ద పట్టణమని ఒకటవ డివిజన్ మరియు 66 వ డివిజన్ యందు విస్తరించి ఉందని అత్యధిక జనాభా కలిగి ఉన్న పట్టణానికి ఉమ్మడి స్మశాన వాటిక లేదని దానితో ప్రజలు రోడ్డు ప్రక్కన శవ దహనాలు చేస్తున్నారని ఇది చాలా ఇబ్బందికరంగా ఉందని గతంలో చాలాసార్లు నగర కార్పొరేషన్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయినా అభివృద్ధి పనులు జరగడంలేదని తెలియజేస్తూ తక్షణమే ఉమ్మడి స్మశాన వాటికకు సంబంధించి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించనైనది. ఇట్టి కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కోశాధికారి జనగాం ప్రశాంత్, ఉపాధ్యక్షులు పెద్దమ్మ క్రాంతి కుమార్, కార్యదర్శి పెద్దమ్మ ప్రశాంత్, సభ్యుడు కర్ణకంటి రాకేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి , ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి**

రాయపర్తి మండలం లోని కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు, సోదరులు గిరిగాని సతీష్, గిరిగాని వేణు నాన్నమ్మ గిరిగాని సత్తెమ్మ ఆదివారం అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు అనే సమాచారం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని, ఝాన్సీ రెడ్డి. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే తో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ మహేందర్ రెడ్డి నాయకులు, గ్రామ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు.

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి.**



హనుమకొండ జిల్లా మండలం ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, తెలంగాణ రాష్ట్రరైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఉమ్మడి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మూలకు పడేసిన ముఖ్యమంత్రి చిత్రపటం

**-ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రికి అవమానం**



**భీమదేవరపల్లి: ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి...**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గ్రామపంచాయతీ భవనంలో మూలకు వేసిన వైనం మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో చోటుచేసు కుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్ర పటాన్ని మూలకు పడేసిన అధికారు లు చోద్యం చూస్తున్నారన్నారు. వివరాల్లోకి వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఉంచగా ముస్తఫా పూర్ పంచాయతీ కార్యదర్శి ముఖ్యమంత్రి చిత్రపటాన్ని తీసి ఒక మూలన పెట్టి తన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం పైన నమ్మకం లేని పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుంచితొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా పోషణ పక్షం



**నర్సంపేట,ఏప్రిల్ , 21(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ సమీపాన గల రైతు వేదికలో ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహార లేమి తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమం రూపొందించబడింది. ఈ నెల 8 నుండి 22 వరకు కార్యక్రమాలను నిర్వహించేలా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ ఆరోగ్యానికి సంబంధించి నిపుణులతో సలహాలు అందించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీల మొదలు బాలింతల ఆరోగ్యాల కోసం అదనంగా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను వివరించారు. మహిళలు, పిల్లలు, కౌమార బాలికలు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో సూచన ప్రాయంగా వివరించారు. అనంతరం రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు మొదటి నుండీ పౌష్టికాహారం తీసుకోవాలని గుర్తు చేశారు. జననం తర్వాత మొదటి వెయ్యి రోజులకు బలమైన ఆహారం అందించాలన్నారు. ఇది తల్లీ బిడ్డలకు మంచిదన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ముందు నుండే బలవర్ధక ఆహారం తీసుకోవాలన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని గుర్తు చేశారు. చిరు ధాన్యాలు రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ భావన మాట్లాడుతూ... గర్భిణీలు మెంటల్ స్ట్రెస్ అసలే పెట్టుకోవద్దన్నారు. రోజూ వాకింగ్ చేయాలన్నారు. ప్రతీ దానికి మెడిసిన్ ఉండదని గుర్తు చేశారు. ఆకుకూరలు, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దృష్టి సమస్య ఎక్కువగా వస్తుందని, క్యారెట్ ఎక్కువగా తీసుకోవాలన్నారు. పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, టీవీలు , మొబైల్స్ ని సాధ్యమైనంత వారికి దూరం చేయాలన్నారు. బయట తినే ఫుడ్ తో ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. రక్త హీనతకు సరిగ్గా తినకపోవడం కారణం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. సరైన ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలని, మిల్లెట్స్ ని ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రీ స్కూల్ కార్యక్రమాలు నేర్చుకుని ప్రాథమిక పాఠశాలకు సిద్ధమైన పిల్లలకు, గ్రాడ్యుయేషన్ డే, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు కవిత, సునీత, సూపర్వైజర్స్ రమ, రాధ, జయరాణి,మాధవి, నజ్మా, భాగ్యమ్మ,అరుణ,హేమలత, పారిజాతం, వాసంతి,అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాధ,శిరీష, సూపర్వైజర్స్, బీసీ శ్రీలత,టీ.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు నీరజ, టీ.ఏ.ఎఫ్ ఆఫీస్ బేరర్స్, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, తల్లులు , ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ మండల సెక్టార్ లీడర్స్, అంగన్వాడి టీచర్స్, పెద్ద సంఖ్యలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన రావు పద్మారెడ్డి, సంతోష్‌రెడ్డి.



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి** ఇటీవల వరంగల్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి. వీరితో పాటుగా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, జిల్లా నాయకులు సంపత్, అరణ్య, ఋత్విక్ ఉన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి “భూ భారతి”

- భూమి ఉన్నప్రతి ఒక్కరికీ ‘భూ భారతి’ చట్టంతో న్యాయం
- పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం “భూ భారతి” చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. సోమవారం, జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారన్నారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ – 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ రాములు, తహసీల్దార్ లు నాగేశ్వరచారీ, చంద్రమోహన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సభ పేరుతో కాలువలు వాగులు, ధ్వంసం చేస్తే సహించం..



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ రజతోత్సవ సభ పేరుతో రైతులకు నీరు అందించే వాగులను కాలువలను ధ్వంసం చేస్తే సహించేది లేదంటూ అగ్రహ వ్యక్తం చేశారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు రజతోత్సవ సభ పేరుతో కాలువలు వాగులను ధ్వంసం చేసి పూడ్చివేత చేసిన వాటిని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలన చేశారు. వారు మాట్లాడుతూ హసన్ పర్తి మండలం అనంతసాగర్ శివారులోని మాటు వాగుకు సంబంధించిన కాలువలో రాత్రికి రాత్రే ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున లారీలతో మట్టిని తీసుకు వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు పై మండిపడ్డారు రజతోత్సవ సభ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ సౌకర్యం కోసం దేవాదుల కాలువకు సంబంధించిన పిల్ల కాలువలను మట్టితో పూడ్చడం సరికాదని అన్నారు ఇంత జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరించిన అధికారుల తీరుపై చరవాణిలో మండిపడ్డారు కాలువలు వాగుల ధ్వంసంపై విచారణ చేసి నివేదిక అందించాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సంతాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లె పోగు రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు,మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హింగే శ్రీకాంత్, గోడిశాల అర్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్,గూడెల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన

- అంగన్వాడి మొదటి సెంటర్ టీచర్ అంబాల విజయ..



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** హనుమకొండ భీమదేవరపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లోని అంగన్వాడి టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అంబాల విజయ మాట్లాడుతూ. పోషణ పక్షం సందర్భంగా తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి చిరుధాన్యాలతో భోజనం చేసి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు అంటే రాగులు, సజ్జలు, అరకలు, కొర్రలు, తెల్ల జొన్నలు ఇలాంటి పదార్థాలను తప్పక తినాలి రాగుల జావా గడక లాంటి చపాతీలు వివిధ రకాల పదార్థాలను చేసుకొని తినాలి దీనివల్ల జరిగే మంచి లాభాలు బీపీ షుగర్ మధుమేహం లాంటివి తగ్గించవచ్చు అని అన్నారు. ఇంకా కూరగాయలతో పిల్లలకు వేషధారణ వేసి కూరగాయల ప్రాముఖ్యత గురించి వివరించారు వంకాయల లో ఐరన్ ఉంటుంది పాలు క్రోడిగుడ్లల్లో క్యాల్షియం ఉంటుంది అలాగే బెల్లం పల్లీలు నువ్వులు ఇలాంటి మునిగాకు కూడా చాలా ముఖ్యమైన పదార్థాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలకు కిశోర బాలికలు అందరూ పోషకాహారాలు ఉన్న పదార్థాలు తినాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అంబాల రూప, జమున, ఇల్లందుల లక్ష్మి, అంబాల సుమలత, సుకన్య, సాంబలక్ష్మి, రచన, గౌతమి, అశ్విని, ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు శాలువాతో సన్మానించిన శనిగరపు వెంకటేష్..



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కే . ఆర్ నాగరాజు నిజామాబాద్ సిటీ పోలిస్ కమిషనర్గా బాధ్యతలు నిర్వహించి 2023 మార్చి నెలలో పదవీ విరమణ చేరిన అనంతరం రాజకీయాల పట్ల ఆసక్తితో ఆయన కాంగ్రెస్ పార్టీ లో చేరాడు. ఎల్కతుర్తి మండలంకు వచ్చిన వర్ధన్నపేట్ అసెంబ్లీ శాసనసభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కు ఘనంగా శాలువాతో సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్, గొడిశాల అర్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పాల్గొన్నారు.

## స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి.**
స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. హన్మకొండ గోపాలపూర్ కే జి రెడ్డి కవెన్షన్స్ లో జరిగిన నూతన కమిటీ అధ్యక్షులుగా బి పరిపూర్ణ చారి, ప్రధాన కార్యదర్శిగా బిల్ల రఘునాథ్ రెడ్డి, ఉపాధ్య క్షులుగా డి. శరవణ్, కోశాధికారిగా బానోత్ కృష్ణ, ఆడిటర్ గా జి. అనిల్ కుమార్, ఈ. ఏకాంబ్రము, సలహా దారులుగా కామిడి సతీష్ రెడ్డి, కార్యదర్శిగా పి. బాపు ఎన్నిక అయ్యారు. ఉపాధ్యాయ ఎం ఎల్ సి గా శ్రీపాల్ రెడ్డిని గెలిపించి వారి సన్మాన సభ విజయంతములో ఎంతగానో కృషి చేసిన పి ఆర్ టి యు సంఘం నేపథ్యము కలిగిన ఉమ్మడి వరంగల్ లోని వివిధ పాఠశాలల్లో పని చేస్తూ లైక్ మైండెడ్ ఉన్న వారితో కలిసి ఈ సంఘం ఏర్పాటు చేసినట్లు ఒకరి కష్టసుఖాలల్లో మరొకరు పాలు పంచుకుని పరస్పర సహకారంతో ముందుకు పోతున్నట్లు నకిరెడ్డి మహేందర్ రెడ్డి, సుధాకర్ రాథోడ్ లు అన్నారు.

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం ఈ గులాబీ జెండా..

**-బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం.. కెటిఆర్ సేన.**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి**
ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయలని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేశ్ భూపాలపల్లి నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీపి రావు సినియర్ నాయకులు ఆశోక్ కొరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల ఆమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ బిఅర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుం దన్నారు. ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27 న వరంగల్ లో జరిగె బిఅర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజల గుండె ధైర్యమే ఈ గులాబి జెండా అని వారు కొరడం జరిగింది.

## ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం 25వ వివాహ వేడుకలు



**భీమదేవరపల్లి: ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి.**
.. మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 25 వసంతాల వివాహ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పెళ్లిరోజు సందర్భంగా భీమదేవరపల్లి మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయ, కోడె మొక్కలు చెల్లించుకున్నారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు అదేవిధంగా దేవాలయ వద్ద కాంగ్రెస్ మహిళా విభాగం అన్నదానం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, యాటపోలు శ్రీనివాస్, పూదరి రవీందర్, చింతరాజు, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, కన్నెబోయిన కుమారస్వామి, నగర బోయిన నాగరాజు, మాడుగుల సంపత్ కుమార్, శ్రీపతి సంపత్ కుమార్ , తాళ్ల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు బొక్కల స్రవంతి , మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుహాసిని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అంబాల మంజుల, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల పండుగను విజయవంతం చేయండి

**-హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీనివాస్ గౌడ్**

**-ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు**

**-మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్.**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు నాగుర్ల వెంకన్న**

**-వాసుదేవ రెడ్డి శోభన్ బాబు వై సతీష్ రెడ్డి రాకేష్ రెడ్డి రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి..**

**-వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం కిషన్ రావు పరిశీలించారు**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను మీడియా సమావేశంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నరు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 15 నెలలు గడిచిన నెరవేర్చకపోవడంతో ప్రజలు అభివృద్ధి పై నిరాశ నిస్పృహతో ఉన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చరని పూర్తిగా నమ్ముతూన్నారు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఎవరికి వీలైనంత గా వారు ట్రాక్టర్లలో వ్యాన్లలో బస్సులలో వారికి వారు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ గా హాజరై సక్సెస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు యావత్ ప్రజానీకం కేసిఆర్ గారు మా భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు ఏం సందేశం ఇవ్వబోతున్నారు అని ఎదురుచూస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిన ఎటువంటి అభివృద్ధి జరుగుతలేదు మా కాళ్ళను మేమే నరుక్కుని కాంగ్రెస్కు ఓటు వేశామని తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు రైతు బీమా రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు వృద్ధులకు రెండు వేల పెన్షన్ ను 4000 చేస్తామని వికలాంగులకు 4000ల పెన్షన్ 6000 చేస్తామని చెప్పి మరిచిపోయారని ఎద్దేవా చేశారు హామీలు ఇచ్చుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. మన రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చే అవకాశం ఉన్నది ఉత్తరకొరియా అమెరికా ఆస్ట్రేలియా నుండి ఎన్నారైలు స్వచ్ఛందంగా మేము వస్తామని ఫోన్ చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్,యేల్తూరి స్వామి, తంగేడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, వినయ్ గౌడ్,జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్, గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య, సాతూరి చంద్రమౌళి, వేముల సమ్మయ్య, మదన్ మోహన్ రావు, వేముల శ్రీనివాస్,కోరే రాజ్ కుమార్, ఎంకే యాదవ్, దేవేందర్ రావు, బాబురావు,దుకిరే రాజేశ్వర్ రావు,శివాజీ, సతీష్, హింగే రాజేశ్వరరావు, హింగే భాస్కర్, అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్, ఉట్కూరి కార్తీక్, ప్రహల్లాద్ రావు, భగవాన్ గౌడ్, డెంగు రమేష్,బొంకురి కార్తీక్, నవీన్, అనిల్, మురళి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు కపట పాదయాత్రలు చేస్తున్నారు. బిజెపి,

**శాయంపేట ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి:**
కాంగ్రెస్ నాయకులు జై భీమ్ జై బాబు జై సంవిధాన్ బ్యానర్లు పట్టుకొని కపట పాదయాత్రలు చేస్తున్నారని బిజెపి పార్టీ నాయకులు ఎద్దేవ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ యందు భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధులు చందుపట్ల కీర్తిరెడ్డి,వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాలు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ ఎత్తుకున్న నినాదం గరీబటావో అది ఇప్పటికి నెరవేరలేదు, ఈ దేశంలో అంబేద్కర్ మా పార్టీ వాడు అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఏమీ గుర్తింపు ఇవ్వకపోగా ఆయనను చాలా సందర్భాల్లో అవమాన పరిచారని ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తే మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దగ్గరుండి ప్రచారంలో పాల్గొని ఆయనను ఓడగోట్టారని అన్నారు. అంబేద్కర్ను అక్కున చేర్చుకున్న భారతీయ జనం ఆయనకు మద్దతు తెలుపుతూ రాజ్యసభకు పంపిందని బిజెపి అధికారంలోకి వచ్చాకే అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వడం జరిగింది అన్నారు . పార్లమెంట్ హాల్లో ఆయన చిత్రపటం పెట్టడానికి కూడా మనసొప్పని కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఏదో చేసిందని ఈరోజునా దేశంలో జై భీమ్ జై బాబు జై సంవిధానాన్ని చెప్తూ బ్యానర్లు పట్టుకుని ఏదో కపట పాదయాత్రలు చేస్తున్నదని అన్నారు. అటల్ బీహార్ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఎంతో ఉన్నత విలువలైన రాజకీయాలు నడిపిస్తూనే ఈ దేశ అభివృద్ధి కొరకు



నిరంతరం పాటుపడ్డాడని రవాణా వ్యవస్థ బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ముందే అంచనా వేసిన అటల్ బీహార్ వాజ్పేయి స్వర్ణ చతుర్భుజి అనే పథకం ద్వారా దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రధాన రహదారులను అనుసంధానం చేసే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టారని ప్రోగ్రాం పరీక్షలు చేపట్టి ప్రపంచ దేశాలకు భారతీయ సత్తా చాటి చెప్పారని అదేవిధంగా వక్ఫ్ బోర్డు ద్వారా ఈ దేశంలోనే ముస్లిం పేదలకు ఏం న్యాయం జరిగిందని అందులోని కొన్ని వర్గ ప్రజలే వక్ఫ్ ద్వారా లబ్ధి పొందుతున్నారు తప్ప వక్స్ బోర్డు ఆధీనంలో కొన్ని లక్షల ఎకరాల భూమి ఉంది అని ఆ భూముల ద్వారా పేద ముస్లిం సోదరులకు అబోర్డు ఏం చేసిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య,చదువు రామచంద్రరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బట్టు రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి జిల్లా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పోల్సనీ తిరుపతిరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పులియాల రాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ సర్వర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు జగ్గయ్య యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,అధ్యక్షులు మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గాదె రమాదేవి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, గంగుల రమణారెడ్డి, వనం దేవ రాజు, మోత్కూరి సత్యనారాయణ, ఎర్ర రాకేష్ రెడ్డి కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, బత్తుల రాజేష్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, పున్నం సాంబయ్య, కన్నెబోయిన రమేష్, ముల్కనూరి వెంకటేష్, మంద మధు, చెక్క దినేష్, మునుకుంట్ల చంద్రమౌళి, మూడేడ్ల పైడి, పరుష బోయిన శంకర్, లావుడియా జగన్ నాయక్, కృష్ణ, వైనాల వీరస్వామి, సీతారాం రెడ్డి,వంగరి వంశీ, గాదె సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, బొంకూరి శివ,జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# గవిచర్ల గ్రామంలో ఘనంగా జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమం

**-బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి**

**-డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

**సంగెం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి గ్రామ అధ్యక్షులు యాకోబు ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రవ వానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరై మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తు న్నామన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడ టంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసా దించిన రాజ్యాంగాన్ని పరిరక్షిం చడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమె ంటులో నిరసన తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు .రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రదినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి మండల ఇన్చార్జి యాకోబ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మాజా తాజా ఎంపీపీ కందగట్ల కళావతి మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ మహిళా మండలి అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య మార్కెట్ డైరెక్టర్లు అచ్చ నాగరాజు నరసింహ నాయక్ సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి కాగితాల జగన్నాచారి కిషోర్ యాదవ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి పాషా మండల కిసాన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ బాష్పాక సదయ్య గుమ్మడి సంపత్ సురేందర్ నాగేష్ యూత్ కాంగ్రెస్ పరకాల ఉపాధ్యక్షురాలు వర్షిత ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు మహిళలు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చరిత్ర తెలియాలంటే సభకు రావాల్సిందే..

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.**

**నేడు ఎల్కతుర్తికి కేటీఆర్ రాక..**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర గాడ్ ఫాదర్ ,ఉద్యమ స్ఫూర్తి దాత కెసిఆర్ చరిత్ర తెలవాలంటే రజతోత్సవ సభకు రావాల్సిందే అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకునేలా రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలంటూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ప్రజలు సభ ఎప్పుడు జరుగుతుందో అని ఎదురు చూస్తున్నారని, కేసీఆర్ గొప్పతనం గురించి తెలియజేశారు. దేశంలో కెసిఆర్ చేసిన రాజీనామాలు రాష్ట్ర ప్రయోజనం కోసం అని రైతులు టిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. జనం గుండెల్లో కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో సుస్థిర స్థానాన్ని కలిగి ఉన్నారని, రాష్ట్రంలో మూడవసారి కేసీఆర్ సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజ లు ఎదురు చూస్తున్నారని అన్నారు .సభ విజయవం తం కోసం నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర నలుమూల ల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచకపోవడంతో ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, రైతు రాజ్యం అంటూ ఏడాదిన్నర పాలనలో రైతులకు సంక్షేమ ఫలాలు అందించుటలో రైతు బీమా ,రైతుబంధు అందించుటలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, పంట పొలాలకు సరైన సమయంలో కరెంటు ,నీరు అందించకపోవడంలో చేతికి వచ్చిన పంటలు అందక తీవ్ర నష్టం ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, కాలేశ్వరం ప్రాజెక్టు రైతులకు అందని ద్రాక్షలా చేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కెసిఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర రాష్ట్రంగా ప్రజలకు అన్ని రంగాల్లో ఆర్థిక వనరులతో సుభిక్ష పాలన అందిస్తూ దేశంలోనే జీఎస్టీని అమలు పరచడంలో మూడవ స్థానము, వృద్ధిరేటులో అగ్రస్థానంగా నిలబెట్టిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని అన్నారు. రిటైర్మెంట్ ఉద్యోగస్తులు జీతాలు రాక కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు ఓటేస్తే అధికారం వచ్చాక రాష్ట్రాన్ని వల్లకాటు చేస్తూ అందినంత రాబందుల దోసకు తింటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన నుండి ప్రజలు విముక్తి కలగాలంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాత కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఈ నెల 27న జరిగే రజోత్సవ సభను నాయకులు , కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే ఓదెల సతీష్ బాబు, దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , నాయకులు నాగూర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి , లింగంపల్లి కిషన్ రావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**నేడు కేటీఆర్ రాక...**

భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం మధ్యాహ్నం సభ స్థలానికి రాబోతున్నారు. ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించి సభపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంకు రోటరీ క్లబ్ వారి సహకారంతో 90 బంక్ బెడ్స్ అందించారు

- ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- విద్యార్థినిలకు కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని...
- రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్, రోటరీ క్లబ్ వరంగల్ వారి సహకారం..



**పర్వతగిరి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జి.బి.వి)లోని విద్యార్థినిలకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్, రోటరీ క్లబ్ వరంగల్ వారి సహకారంతో 90 బంక్ బెడ్స్ వర్ధన్నపేట శాసనసభ్యులు కే. ఆర్ నాగరాజు, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడారు. చెరువు ప్రక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు పాముల వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 90 బంక్ బెడ్స్ (180 మంది విద్యార్థులకు), 180 పరుపులు, 180 పిల్లోలు అందించడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ ఏది కూడా 100% ఉచితంగా ఇవ్వదని బాధిత భాగస్వామ్యం ఉంటేనే సహకారం అందిస్తుందని తెలిపారు. దానిలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వారు 25% నిధులు సమకూర్చుడానికి, స్థానిక కాంగ్రెస్ లీడర్ పిన్నింటి అనిల్ రావు సూచనతో, స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని ?1,25,000/-అందించారని, దానికి 75% రోటరీ క్లబ్ నుండి నిధులు సమకూర్చి 90 బంక్ బెడ్స్ అందించడం జరిగిందని, అందులో తల్లి తండ్రి లేని, తల్లి లేని, తండ్రి లేని పిల్లలకు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు మాట్లాడుతూ 'టీచర్ల చేతిలో బెత్తెం లేనందున క్రమశిక్షణ, పోలీసుల చేతిలో లాటి లేనందున పోయాయని అన్నారు. విద్యార్థులు వచ్చే సెలవుల్లో ఇంటికి వెళ్లిన తర్వాత మీ వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయకూడదని చెప్పారు. బహిర్గతం చేయడం ద్వారా సైబర్ నేరగాళ్ల ఉచ్చుల్లో పడి ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని సూచించారు. రోటరీ క్లబ్ వారు కస్తూర్బా విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బంక్ బెడ్స్ అందించడం సంతోషకరమని, ఈ ఆర్థిక సంవత్సరంలో సిడిఎఫ్ నిధుల నుండి విద్యార్థుల మంచినీటి సౌకర్యం కోసం వినియోగిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు రోటరీ క్లబ్ ప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

**గారే జయరాజ్ కి అభినందనలు..**

కొందరు తల్లి తండ్రులు లేని, కొందరు తల్లి, మరి కొందరు తండ్రి లేని కె.జి.బి.వి విద్యార్థులను పరిచయం చేసిన మండల విద్యావనరుల కేంద్రంలో తాత్కాలిక ఉద్యోగి గారె జమరాజ్కు సభాముఖంగా రోటరీ క్లబ్ తరుపున, కె.జి.బి.వి తరువున ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిసిడిఓ కొల్లూరి ఫ్లోరెన్స్, స్థానిక తహసిల్దార్ టి వెంకటస్వామి, పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మా, రోటరీ క్లబ్ ప్రతినిధులు బాల కోటిరెడ్డి, రాజగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రతినిధులు బొట్ల మహేంద్ర, ఇస్లావత్ సావిత్రి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు కూసం రామచందర్, సునీల్ రావు, అనిల్ రావు, గంగాధర్ రావు, కుంచాల రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం, జి ఎస్ ఆర్,

**శాయంపేట , ఏప్రిల్ , 21 (ప్రజాజ్యోతి):**

రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని రైతు వేదికలో ఎమ్మార్వో సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరయ్యారు. ఈ సదస్సుకు మండలంలోని పలు గ్రామాల రైతులు చేరుకొని వారి యొక్క భూ సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టం 2025 రైతుల పాలిట నేస్తం అని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టంను తీసుకొచ్చిందని అన్నారు. రైతులు పైసా ఖర్చు లేకుండా తమ భూముల సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని రెవెన్యూ అధికారులు గ్రామాల్లోకి వచ్చి తమ తమ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను దగా చేసిందని అన్నారు. రైతుల కళ్లలో ఆనందం చూడాలనే ఉద్దేశ్యంతోనే రైతులకు రుణ మాఫీ చేసిందని, రైతులు పండించిన వరి ధాన్యము పంటలకు మద్దతు ధర ఇస్తూ, బోనస్ 500 రూపాయలు ఇస్తున్నాము అన్నారు. భూ భారతి చట్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు ఎంతోమంది రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయినా కూడా వారి సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఇప్పుడు రైతులకు భూభారతి 2025 చట్టం మంచి అవకాశాన్ని కల్పించిందని దీంతో రైతుల కష్టం తీరుతుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్ట ప్రకారం రెవెన్యూ కార్యాలయం కు వెళ్లి మీ సమస్య అధికారులకు తెలియజేస్తే మీ యొక్క భూమి వద్దకు వచ్చి పరిశీలించి సమస్యను పరిష్కరించి మళ్లీ మీకు కొత్త పాస్ బుక్కులు పంపిణీ చేస్తారని అన్నారు. భూభారతి చట్టం పై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, ఏవో గంగాజమున, ఆర్ ఐ, రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చంద్ర ప్రకాష్ చక్రపాణి, రఘుపతి రెడ్డి, కృష్ణమూర్తి, రవీందర్, భాస్కర్,చిందం రవి, కట్టయ్య, రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



